Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక: 170 | హైదరాబాద్ | శుక్రవారం | 1 -03 - 2024 | పేజీలు: 8 | రూ.4/-




## అత్యంత శక్తిమంతమైన భారతీయుల జాబితాలో ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డి చోటు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** అత్యంత శక్తిమంతమైన 40 మంది భారతీయుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోటు దక్కించుకున్నారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన జాబితా ప్రకారం, ఈ జాబితాలో ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతమైన భారతీయుడిగా మొదటిస్థానంలో కొనసాగుతున్నారు, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రెండో స్థానంలో, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్‌సంఘ్‌చాలక్ (అధినేత) మోహన్ భగవత్ మూడో స్థానంలో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 39వ స్థానం దక్కించుకున్నారు. రేవంత్ రెడ్డి కంటే ఒక స్థానం ముందు అంటే 38వ స్థానంలో క్రికెటర్ విరాట్ కోహ్లీ ఉన్నారు.


వివరాలు 2లో



## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి...

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. గురువారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో ఈమేరకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఏకంగా 11,062 పోస్టులతో జారీ అయిన ఈ నోటిఫికేషన్ లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 2,629 ఉండగా.. ఎస్జీటీ పోస్టులు 6,508 ఖాళీలు ఉన్నాయి. భాషా పండితులు 727, పీఈటీలు 182 పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీలు 796 పోస్టులు ఉన్నాయి.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ ను రేవంత్ రెడ్డి సర్కారు రద్దు చేసింది. గతేడాది సెప్టెంబర్ 6న 5,089 పోస్టులతో బిఆర్ఎస్ ప్రభుత్వం నియామక ప్రకటన విడుదల చేసింది. తాజాగా ఈ నోటిఫికేషన్ ను రద్దు చేసి, అదనంగా 5 వేల పోస్టులు కలిపి మొత్తం 11,062 పోస్టులతో రేవంత్ రెడ్డి కొత్త నోటిఫికేషన్ ను విడుదల చేశారు. అప్పట్లో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని సీఎం స్పష్టతనిచ్చారు. పాత దరఖాస్తులు చెల్లుబాటులో ఉంటాయని.. కొత్త డీఎస్సీకి వాటిని పరిగణనలోనికి తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తెలిపారు.

## ధరణి మార్గదర్శకాలని జారీ చేసిన ప్రభుత్వం...



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ధరణి మార్గదర్శకాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసింది. సమస్యల పరిష్కారానికి అధికారులని ప్రభుత్వం అలానే ఆర్డిఓ లకి అధికారుల్ని బధలాయించింది. ధరణి సమస్యల పరిష్కారానికి అధికారాల బదలాయింపు చేసింది. తహసీల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, సీసీఎల్ఏలకు అధికారాలు బదలాయింపు చేసింది. ఏ స్థాయి అధికారికి ఎలాంటి అధికారాలు ఉంటాయో మార్గదర్శకాల్లో పేర్కొంది.17 రకాల మాడ్యుల్స్కు సంబంధించి సవరింపుల కోసం వచ్చిన అప్లికేషన్ల సంఖ్య 2.45 లక్షలకు చేరుకుంది. ధరణి పోర్టల్లో సవరింపుల కోసం పెండింగ్లో ఉన్న దరఖాస్తులు సంఖ్య 2,45,037గా ఉంది. పట్టాదారు పాస్పుస్తకాల్లో డేటా కరెక్షన్ కోసం లక్షకుపైగా అప్లికేషన్లు వచ్చాయని అధికారులు తెలిపారు. రికార్డుల అప్డేషన్ పేరుతో నిషేధిత జాబితా పార్ట్-బిలో 13.38 లక్షల ఎకరాలు ఉన్నాయి. అలాగే ఎలాంటి కారణాలు లేకుండా నిషేధిత జాబితాలో 5.07 లక్షల ఎకరాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మార్చి 1 నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

## మా ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగిఉండొచ్చు: కెటిఆర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ది పేమెంట్ కోటా.. డబ్బులిచ్చి పదవి తెచ్చుకున్నారు. నాది మేనేజ్ మెంట్ కోటా ఐతే.. రాహుల్, ప్రియంకాది ఏం కోటా అని కెటిఆర్ ప్రశ్నించారు. పేమెంట్ కోటా కాబట్టే రేవంత్ ఢిల్లీకి పేమెంట్ చేయాలన్నారు. బిల్డర్లు, వ్యాపారులను బెదిరించి రేవంత్ ఢిల్లీకి కప్పం కట్టాలని తెలిపారు. రేవంత్ సెస్ పై త్వరలో బిల్డర్లు, వ్యాపారులు రోడ్డెక్కుతారని చెప్పారు.తమ ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగిఉండొచ్చు. ప్రభుత్వంలో అన్ని సిఎం, మంత్రులకు తెలియాలని లేదన్నారు. తప్పులు జరిగాయనుకుంటే విచారించి చర్యలు తీసుకొండి. మార్చి 2 నుంచి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిత్వాలపై కసరత్తు మొదలుకానుందన్న కెటిఆర్ ఎంపి అభ్యర్థిత్వాలపై కెసిఆర్ సమావేశాలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు.

## నకిలీ ఫింగర్ ప్రింట్‌తో జిహెచ్ఎంసికి గండి

■ రాకున్న హాజరువేస్తున్న కాంట్రాక్టర్లు ■ అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నకిలీ వేలిముద్రలతో జిహెచ్ఎంసి ఉద్యోగుల హాజరు వేస్తున్న ఇద్దరు కాంట్రాక్టర్లను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఉమేష్, శ్రీరామ్ అనే కాంట్రాక్టర్లు జిహెచ్ఎంసిలో పలు పనులు చేస్తున్నారు. వీరు ఇద్దరు తమ పరిధిలో పనిచేస్తున్న స్వీపర్ల నకిలీ ఫింగర్ ప్రింట్లు తయారు చేసి వారు విధులకు హాజరు కాకున్నా హాజరైనట్లు వేస్తున్నారు.ఇలా ఒక్కో సర్కిల్‌లో 12 నుంచి 16మంది ఉద్యోగులు లేనప్పటికి ఉన్నట్లు ఫింగర్ ప్రింట్‌తో హాజరు వేస్తూ జిహెచ్ఎంసి నుంచి వేతనాలు తీసుకుంటున్నారు. ఈ విషయం సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు తెలియడంతో దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 30 నుంచి 40 నకిలీ ఫింగర్ ప్రింట్స్ శాంపిల్స్‌ను సీజ్ చేశారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



## బిజెపిలో చేరిన నాగర్‌కర్నూల్ ఎంపి

2లో



## అత్యంత శక్తిమంతమైన భారతీయుల జాబితాలో ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డి చోటు

(మొదటి పేజీ తరువాయి)

### అత్యంత శక్తివంతమైన 40 మంది వీరే..

నరేంద్ర మోడీ, భారత ప్రధాని,అమిత్ షా, కేంద్ర హోంమంత్రి ,మోహన్ భగవత్, ఆరెస్సెస్ చీఫ్ డీవై చంద్రచూడ్, భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ జైశంకర్, విదేశాంగ మంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక మంత్రి జేపీ నడ్డా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు గౌతం అదానీ, అదానీ గ్రూప్ చైర్మన్ ముఖేష్ అంబానీ, రిలయన్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పీయూష్ గోయల్, వాణిజ్య మంత్రి, సభా నాయకుడు, రాజ్యసభ అశ్విని వైష్ణవ్, రైల్వే, టెలికాం అండ్ ఐటీ శాఖ మంత్రి హిమంత బిశ్వ శర్మ, అసోం ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనాయకుడు అజిత్ దోవల్, జాతీయ భద్రతా సలహాదారు అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్యమంత్రి శక్తికాంత దాస్, ఆర్బీఐ గవర్నర్ హర్దీప్ సింగ్ పూరి, కేంద్రమంత్రి 21.సంజీవ్ ఖన్నా, సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిద్ధరామయ్య, కర్ణాటక ముఖ్యమంత్రి మన్సుఖ్ మాండవియా, కేంద్రమంత్రి నితీష్ కుమార్, బీహార్ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, తమిళనాడు ముఖ్యమంత్రి నీతా అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ అండ్ వ్యవస్థాపకురాలు షారుఖ్ ఖాన్, బాలీవుడ్ నటుడు నటరాజన్ చంద్రశేఖరన్, టాటా గ్రూప్ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు రాహుల్ నవీన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ భూపేందర్ యాదవ్, కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్రమంత్రి దత్తాత్రేయ హొసబాలే, ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి జై షా, బీసీసీఐ కార్యదర్శి మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అధ్యక్షుడు అజీమ్ ప్రేమ్‌జీ, విప్రో వ్యవస్థాపకుడు విరాట్ కోహ్లీ, క్రికెటర్ రేవంత్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి వినయ్ కుమార్ సక్సేనా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్

## ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు త్వరలోనే మంజూరు: పొంగులేటి....



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. అభయ హస్తం గ్యారంటీలతో పాటు డిక్లరేషన్లను కూడా త్వరలో ఒక్కొక్కటిగా అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు త్వరలోనే మంజూరు చేస్తామని ప్రకటించారు. మహిళలకు రూ.2,500 అందిస్తామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో వందల సంఖ్యల్లోనే రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చారు. కానీ మేం అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం. అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం గ్రామీణ మండలం వెంకటగిరిలో రూ.2.65 కోట్లతో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం, తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురంలో రూ.5 కోట్లతో గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి పొంగులేటి శంకుస్థాపన చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ రాజ్యంలో తప్పకుండా అమలుచేసి తీరతామని మంత్రి స్పష్టం చేశారు. ధరణిలో వచ్చిన 2.45 లక్షల దరఖాస్తులను పరిష్కరిస్తామని చెప్పారు.

## బిజెపిలో చేరిన నాగర్‌కర్నూల్ ఎంపి

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నాగర్‌కర్నూల్‌కు చెందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) ఎంపీ పోతుగంటి రాములు గురువారం రాజీనామా చేశారు. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు భారతీయ జనతా పార్టీలో చేరారు. కొంతకాలంగా బీఆర్‌ఎస్ సీనియర్ నాయకత్వంపై అసంతృప్తితో పార్టీని వీడి జిల్లాలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి తన కొడుకు భరత్‌కి టిక్కెట్ ఇస్తానని పార్టీ హామీ ఇవ్వడంతో ఆయన బీజేపీలో చేరారు. ఇదిలావుండగా, అచ్చంపేట బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, రాములు మధ్య విభేదాలు ఇటీవల కాలంలో తీవ్రస్థాయికి చేరుకోవడంతో ఆ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా బాలరాజు పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే పార్టీని వీడినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.




# మధ్యప్రదేశ్‌లో వ్యాన్ బోల్తాపడి 14 మంది మృతి



**తెలంగాణ వీణ/దిండోరి (ఎంపి) :** మధ్యప్రదేశ్ దిండోరి జిల్లాలో గురువారం మధ్యాహ్నం లోయలో వ్యాన్ బోల్తాపడి 14 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మంది గాయపడ్డారు. బద్జార్ ఘాట్ సమీపాన మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. వ్యాన్ డ్రైవర్ అదుపు తప్పడంతో 50 అడుగుల లోతు లోయలో వ్యాన్ బోల్తాపడింది. 14 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఏడుగురు పురుషులు కాగా, ఆరుగురు మహిళలు, బాలుడు ఉన్నారు. ఈ ఘోర ప్రమాదానికి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రైమ్ మినిస్టర్స్ నేషనల్ రిలీఫ్ ఫండ్ (పిఎంఎన్ఆర్ఎఫ్) నుంచి రూ. 2 లక్షలు వంతున, గాయపడిన వారికి రూ. 50,000 వంతున ప్రధాని మోడీ ఆర్థిక సాయం ప్రకటించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కూడా మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల వంతున సాయం ప్రకటించారు.దిండోరి జిల్లా షాపురా బ్లాక్ లోని మసూర్ గుఫ్రీ గ్రామంలో ఒక కార్యక్రమం పూర్తి చేసుకుని తిరిగి అంహాయి దేవ్రీకి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని సబ్‌డివిజనల్ ఆఫీసర్ ఆఫ్ పోలీస్ ముఖేశ్ అవింద్ర చెప్పారు. దిండోరి జిల్లా కలెక్టర్ వికాస్ మిశ్రా, ఎస్పి అఖిల్ పటేల్ ప్రమాదస్థలానికి వెళ్లి బాధితులకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. గాయపడిన వారిని షాపురా కమ్యూనిటీహెల్త్ సెంటర్‌లో చికిత్సకోసం చేర్చారు. వీరిలో ఆరుగురి పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలుస్తోంది. ఇద్దరిని జబల్‌పూర్ ఆస్పత్రికి తరలించారు. రాష్ట్ర మంత్రి సంపతీయ యుకేను వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించాల్సిందిగా ముఖ్యమంత్రి యాదవ్ సూచించారు. సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ సిఎం కమల్‌నాథ్ తీవ్ర సంతాపం వెలిబుచ్చారు.

# మేడారం హుండీల్లో నకిలీ నోట్ల కలకలం




**తెలంగాణ వీణ/వరంగల్:** మేడారం మహా జాతర హుండీల్లో నకిలీ నోట్లు కలకలం రేపాయి. నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన జాతరలో దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన 512 హుండీలను ఇటీవల హన్మకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపానికి తరలించారు. హుండీలకు పోలీస్ శాఖ భారీ భద్రత ఏర్పాటు చేసింది. గురువారం నుంచి హుండీల్లో కానుకల లెక్కింపు ప్రక్రియ చేపట్టగానే నకిలీ నోట్లు వెలుగు చూడడంతో అధికారులు ఖంగుతిన్నారు. ఇప్పటిదాకా చూడని నోట్లు రావడం విస్మయానికి గురిచేసింది. 300 మంది సిబ్బందిని నియమించి లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. అధికారుల పర్యవేక్షణలో ఒక్కో హుండీని తెరిచి లెక్కిస్తున్నారు. దాదాపుగా 10 రోజులకు పైగా ఈ లెక్కింపు సాగుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే, తొలిరోజు లెక్కింపు ప్రక్రియలో నకిలీ నోట్లు వెలుగు చూడడం ఆందోళన కలిగిస్తోంది. హుండీలో ఆరు నకిలీ నోట్లను అధికారులు గుర్తించారు. అన్నీ కూడా వంద రూపాయల నోట్లు కావడం గమనార్హం. తొలి లెక్కింపులో నకిలీ నోట్లు రావడంతో మిగతా హుండీల్లో ఎలాంటివి వస్తాయోననే ఆందోళన వ్యక్తమవుతోంది.నకిలీ నోట్లు వేసిన వ్యక్తులు తమ డిమాండ్‌తో కూడిన లేఖను కూడా హుండీలో వేశారు. నకిలీగా గుర్తించిన వంద నోటులో అంబేద్కర్ ఫొటో ముద్రించి ఉంది. మరోవైపు నకిలీ నోట్లు వేసిన వ్యక్తులు మాత్రం వంద నోటుపై అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని డిమాండ్ చేశారు. హుండీల్లో నకిలీ నోట్లు రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. నకిలీ నోట్లు కేవలం ఒక్క హుండీకే పరిమితం అయిందా లేక ఇంకా చెలామణిలో ఉన్నాయా అనే కోణంలో నిఘా పెట్టారు. ప్రధానంగా ఏజెన్సీ ఏరియాపై ఫోకస్ పెట్టారు. ఏజెన్సీ ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని వీటిని చెలామణి చేస్తారేమోనని పోలీసులు భావిస్తున్నారు. కాగా, 512 హుండీల లెక్కింపు 10 నుంచి 15 రోజుల పాటు సాగుతుందని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత తెలిపారు. జాతర పూర్తయినప్పటికీ ఇంకా భక్తులు వస్తున్నందున కొన్ని హుండీలు ఏర్పాటు చేశామని తెలిపారు. సమ్మ సారలమ్మ జాతర ముగిసి, తిరుగువారం కూడా పూర్తయినందున మిగిలిన హుండీలను కూడా లెక్కిస్తామని మేడారం జాతర ఇఒ రాజేంద్రం తెలిపారు.

# లోక్‌సభలో ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి మధ్య ఎన్నికల పోరు: డికె అరుణ



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్య ద్విముఖ పోరు ఉంటుందని, మెజార్టీ సీట్లు తమ పార్టీ కైవసం చేసుకుంటుందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి. కె. అరుణ పేర్కొన్నారు. ఎంపి అభ్యర్థుల తొలి జాబితాపై కసరత్తులు జరుగుతున్న నేపథ్యంలో మీడియాతో మాట్లాడుతూ తొలి జాబితాలో తెలంగాణ నుంచి ఎక్కువ సీట్లు ప్రకటించే అవకాశం ఉందని, ఒక్కో నియోజకవర్గం నుంచి 5మందికి పైగా పేర్లు ఉన్నాయని, గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నవాళ్లకే సీటు దక్కుతుందన్నారు. దేశమంతా మోడీ మేనియా నడుస్తోందని, దక్షిణ భారతదేశం నుంచి మెజార్టీ స్థానాలు గెలవనున్నామని, ఎన్నికల్లో తెలంగాణ తరుపున 10 నుంచి 12 స్థానాలు గెలిచి మోడీకి బహుమతిగా ఇస్తామని చెప్పారు.వివిధ పార్టీలకు చెందిన నాయకులు మోడీకి ఆకర్షితులు అవుతున్నారని, ఇంకా కొందరు సీనియర్లు తమకు టచ్‌లో ఉన్నారని, వారితో చర్చలు జరుగుతున్నాయని, చర్చలు ముగిసిన అనంతరం వారిని పార్టీలో చేర్చుకుని ఎన్నికలకు వెళ్లుతామని తెలిపారు. తెలంగాణలో త్రిముఖ పోటీ లేదని జాతీయ పార్టీల మధ్య మాత్రమే ఉంటుందన్నారు. గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఇస్తామని చెప్పి అధికారం చేపట్టిన తరువాత పార్లమెంటు ఎన్నికల్లో 17 సీట్లు గెలిపిస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఆపార్టీ నేతలతు ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ గ్యారెంటీలు నమ్మరని, ప్రధాని గ్యారెంటీని బలంగా నమ్ముతున్నారని పేర్కొన్నారు.

# కెటిఆర్‌కు ప్రత్యర్థిగా నేనే బరిలో దిగుతా: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రేవంత్ రెడ్డికి సవాల్ విసిరే స్థాయి కెటిఆర్‌కు లేదని, తాను కూడా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి బరిలో దిగుతానని, సిరిసిల్లలో రాజీనామా చేసి కెటిఆర్ మల్కాజిగిరి లేదా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానంటే తాను కూడా ఆయన ప్రత్యర్థిగా పోటీకి సిద్ధమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్‌కు సవాల్ విసిరారు. ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న కాంగ్రెస్ పార్టీ తరుపున తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వస్తానని, ఎవరివైపు న్యాయం ఉంది, ఎవరిని గెలిపించాలన్నది ప్రజలు నిర్ణయిస్తారని కెటిఆర్ ఈ విషయాన్ని తెలుసుకోవాలని బల్మూరి వెంకట్ అన్నారు. సంస్కారం గురించి కెటిఆర్ మాట్లాడుతుంటే నవ్వు వస్తుందని వెంకట్ ఎద్దేవా చేశారు. గతంలో కెసిఆర్ సిఎంగా ఉన్నప్పుడు మాట్లాడిన మాటలు సమాజం మొత్తం చూసిందని ఆయన ఎద్దేవా చేశారు. శాసనసభలో కూడా కెసిఆర్ ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తే ఎంత ఎగతాళిగా మాట్లాడారో ప్రజలు గమనించారన్నారు.

### కెసిఆర్ సవాల్‌ను రేవంత్ స్వీకరించారు...

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని కెసిఆర్ అన్నారని, పిసిసి అధ్యక్షుడి స్థాయిలో రేవంత్ రెడ్డి సవాల్‌ని స్వీకరించి 64 స్థానాలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకొచ్చామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం మొదటి రోజు నుంచే ఇచ్చిన 6 గ్యారంటీల పై చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలపై పగలు,రాత్రి అనే తేడా లేకుండా 24 గంటలు ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. సెక్రటేరియట్‌లో ఎప్పుడు అందు బాటులో ఉంటూ ప్రజా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ గతంలో దళితుడిని సిఎం చేస్తానని చేయలేదని, కెజి టు పిజి ఉచిత విద్య అని చెప్పి ప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. యువకులకు 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పి మోసం చేశారని, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ అని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ అని మోసం చేశారని బల్మూరి వెంకట్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి సిఎం గా ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచే ప్రజల కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. మిగిలిన హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు.

# రూ. 21 కోట్లతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రారంభం...

**- శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్....**

**- ప్రజా ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది**

**- శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు వెల్లడి....**





**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** ప్రజా ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, నూజివీడు లో 21 కోట్ల రూపాయలతో ఆధునిక వైద్య సదుపాయాలతో ఆసుపత్రి నిర్మాణం అందుకు తార్కాణమని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. గురువారం నూజివీడులో 21.15 కోట్ల రూపాయల నాబార్డ్ నిధులతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తో కలిసి నూజివీడు శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఎన్నో సంస్కరణలు చేస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయి లో నిలిపి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సంకల్పంతో నూజివీడులో అధునాతన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రూ. 21 కోట్లతో నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. 25 సంవత్సరాలు క్రితం కృష్ణాజిల్లాలో బందరు తరువాత నూజివీడులో నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా మోకాళ్లకు ఆపరేషన్ చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని నెలకు సుమారు 30 ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ప్రసూతి కాన్పులు, ఆపరేషన్లు నెలకు 250 ఈ ఆసుపత్రి ద్వారా జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో ఎక్కడాలేని విధంగా ఈ ఆసుపత్రిలో 23మంది యువ డాక్టర్లతో రోగులకు సేవలు అందించడం జరుగుతుందని, ఉత్తమ వైద్య సేవలకు నూజివీడు ఏరియా ఆసుపత్రికి నాక్ ధృవీకరణతోపాటు మూడు సార్లు కాయాకల్ప్ అవార్డు లను పొందిందన్నారు. ఈ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్స్ , ఈఎన్ టి, డెంటల్, ఫిజియోథెరఫీ, ప్రసూతి, జనరల్ మెడిసన్, జనరల్ సర్జరీ, చంటి పిల్లల వైద్యం తదితర వైద్య సేవలు ఈ ఆసుపత్రిద్వారా రోగులు పొందుతున్నారని తెలిపారు. మరి ముఖ్యంగా ఈ ఆసుపత్రిలో 20 బెడ్స్ కిడ్నీ పేషెంట్లకు డయాలసిస్ కింద సేవలు అందించడానికి ఏర్పాట్లు ఉన్నాయని దీనికి అపోలో, లైన్స్ క్లబ్ ద్వారా డయాలసిస్ కు సంబంధించిన మిషనిరీలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. పాత ఆసుపత్రిలో మూడు ఆపరేషన్ థియేటర్లు ఉండగా కొత్త ఆసుపత్రిలో 6 ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయని చెప్పారు. రాబోయే రోజుల్లో నూజివీడు ఏరియా ఆసుపత్రిని 100 పడకల నుండి 200 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేట్ చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపామని తెలిపారు. మరి ముఖ్యంగా ఈ నూతన ఏరియా ఆసుపత్రిలో గుండెపోటుకు సంబంధించిన స్టేమి కూడా ఏర్పాటు చేయడం జరిగిందని రూ. 40 వేలు ఖరీదు చేసే ఇంజెక్షన్ ఉచితంగా గుండెపోటు వచ్చిన వారికి ఇవ్వడం ద్వారా వారి ప్రాణాలను కాపాడకలుగుతామని తెలిపారు. ఏలూరు జిల్లా ఏరియా ఆసుపత్రి తరువాత రెండవ ప్లేస్ లో నూజివీడు ఆసుపత్రి ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోనే నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు మెరుగైన సేవలు అందించడంలో మొదటి స్థానం సాధిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నూజివీడు అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం ద్వారా అనేక అభివృద్ధికార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టగలిగానని చెప్పారు. రాష్ట్రంలో 8 కేంద్రీయ విద్యాలయాలు మంజూరులో నూజివీడుకు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో నూజివీడు ట్రిపుల్ ఐటి ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. త్వరలో నూజివీడు క్రీడా స్టేడియం ఏర్పాటుకు శంఖుస్థాపన చేస్తామన్నారు. అలాగే రూ. 25 కోట్లతో రింగ్ రోడ్డు ఏర్పాటు, రూ. 6 కోట్లతో పిజి సెంటర్ భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. నూజివీడు మండలంలో 16 సచివాలాయాల పరిధిలో అభివృద్ధి పనులకు, సచివాలయ భవనాల నిర్మాణానికి గాను రూ. 16 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని తెలిపారు. అలాగే రూ. 4 కోట్లతో రోడ్లు నిర్మాణం, మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషిచేశానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూజివీడు అభివృద్ధికి తోడ్పాటును, సహాయ సహకారాలు అందించారని రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి తాను పాటుపడతానని వెల్లడించారు.కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు లకు నూజివీడు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఏవిఆర్ మోహన్, సీనియర్ డాక్టర్ నరేంద్రసింగ్, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కలికి ఏరియా ఆసుపత్రిని ప్రారంభించారు. అదే విధంగా ఐసియు వార్డును జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రారంభించగా జనరల్ వార్డులను ఆర్డిఓ వై. భవానీశంకరి ప్రారంభించారు. అలాగే వివిధ యూనిట్లను ప్రజా ప్రతినిధులచేత ప్రారంభించడం జరిగింది. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, కారుమూరి సునీల్ కుమార్, ఎపి కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణిదుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, డిసిహెచ్ఎస్ బి. పాల్ సతీష్ కుమార్, డా. నాగేశ్వరరావు, 26,27 వార్డు కౌన్సిలర్లు మల్లిశెట్టి ప్రియదర్శిని, గాజుల సీతకుమారి, జెడ్పి టిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల మీడియా ఏర్పాటు



**తెలంగాణ వీణ/ఏలూరు:**జిల్లా ఎన్నికల మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని జల భవన్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో జిల్లా ఎన్నికల మీడియా సెంటర్ మరియు ఎం.సి. ఎం.సి., కేంద్రాల ఏర్పాటు అంశాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు అందించేందుకు కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. అంతేకాక ఎన్నికల సమయంలో అభ్యర్థులకు సంబందించిన ఎన్నికల ప్రకటనలకు అనుమతులు మంజూరు చేసేందుకు మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. అందుకు సంబంధించి చర్యలు వెంటనే తీసుకోవాలని జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావును కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎన్నికల మీడియా సెంటర్ మరియు ఎం.సి. ఎం.సి., కేంద్రాల ఏర్పాటు కు అవసరమైన మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని డి ఆర్ ఓ పుష్మమణి , కలెక్టరేట్ పరిపాలనాధికారి కాశీ విశ్వేశ్వరరావు లను కలెక్టర్ ఆదేశించారు.

## ఎన్నికల సామాగ్రి భద్రపరచిన ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:**ఏలూరు జిల్లాకు చెందిన ఎన్నికల సామాగ్రి భద్రపరిచే గోదాంను ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీచేసే ప్రక్రియలో బాగంగా సందర్శించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు.గురువారం స్థానిక కలెక్టరేట్ వద్ద నున్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరిచే గోదాం ను సందర్శించి గోదాముకు వేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంతకం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాం ను క్షుణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవిఎం గోదాం వద్ద ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ వెంట డి ఆర్ ఓ పుష్పమణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి కె. కాశీవిశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, పాల్గొన్నారు.

## రాచకొండలో 17 మంది ఇన్స్పెక్టర్‌లు బదిలీ...


**తెలంగాణ వీణ/రాచకొండ:** రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో పరిపాలన విధానం లో భాగంగా 17 ఇన్స్పెక్టర్‌లను బదిలీ చేస్తు సీపీ తరుణ్ జోషి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.సరూర్ నగర్, ఎల్బినగర్, జవహరనగర్, వనస్థలిపురం, కుషాయిగూడ, యాదగిరిగుట్ట రూరల్, హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ, అబ్దుల్లాపూర్ మెట్, ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్లకు కొత్త ఇన్స్పెక్టర్ లను కేటాయించారు. మరికొందరికి ట్రాఫిక్, డిటేక్టివ్ ఇన్స్పెక్టర్, స్పెషల్ బ్రాంచి విభాగాలకు ఇన్స్పెక్టర్ పోస్టింగ్‌లను కల్పించారు.




# డౌట్ వద్దు..ఉద్యోగాలు ఇప్పిస్తాం!

- రంగంలోకి దిగిన ప్రైవేట్ సంస్థ
- నిరుద్యోగ యువతీ యువకులకు వల
- ఊరు పేరు లేని కార్యాలయంలో ఏం జరుగుతోంది
- దర్జాగా దరఖాస్తుల స్వీకరణ
- కొంతమంది కొలువులు రాక గిరి ప్రదర్శనలు
- మరికొందరికి జీతాలు రాక తంటాలు






**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**ఇటీవల కొందరు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రంగంలో దిగడం ఫ్యాషన్ అయిపోయింది.. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉండడంతో ఇదే అదునుగా భావించిన మాయగాళ్లు ప్రవేట్ ప్రభుత్వ రంగ సంస్థల్లో కొలువులు చూపిస్తామని అక్కడక్కడ బ్రాంచీలు ఓపెన్ చేసి అమాయకులను బురిడీ కొట్టిస్తున్న దారుణ పరిస్థితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నెలకొంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఒక మాయ ముఠా తమది ప్రైవేట్ కంపెనీ అని నమ్మబలికి ఒక గదిని అద్దెకు తీసుకొని అందులో తిష్ట వేయడం జరిగింది. ఇక చిన్న చిన్నగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చాప కింద నీరులా మాయ ముఠా ప్రచారానికి శ్రీకారం చుట్టి వల వేయడం జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎక్కడైనా సరే కొలువులు గ్యారెంటీ అంటూ నిరుద్యోగులు నమ్మించి వారి వద్ద నుండి దరఖాస్తులు తీసుకొని మూడు లక్షల నుండి 5 లక్షల వరకు వసూలు చేసి జేబులో వేసుకున్నారు. అయితే దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరికి ప్రైవేట్ కంపెనీలో ఈ ముఠా కొలువులు ఇప్పించినప్పటికీ వారికి నాలుగైదు నెలల నుండి జీతాలు రాక ఊరు పేరు లేని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. మరికొందరికి అసలే కొలువులు రాక వారు సైతం కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ఈ తంతు ఆ నోట ఈ నోట బయటకు పొక్కి గత కొద్ది రోజులుగా ప్రచారం జరగడంతో అసలు విషయం బయటపడింది. ఉద్యోగాలు రాక మాయ ముఠా తీసుకున్న డబ్బులను రాబట్టుకునేందుకు అనేకమంది కార్యాలయం వద్ద బాధితులు పడిగాపులు కాస్తున్న ఫలితం లేదని పలువురు విలేకరుల వద్దకు వచ్చి గోడును విన్నవించుకున్నారు. కార్యాలయానికి ఊరు లేదు పేరు లేదు.నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఒక ముఠా శ్రీనగర్ కాలనీలో రూమును అద్దెకు తీసుకొని దందాకు శ్రీకారం చుట్టింది. అయితే ఈ కార్యాలయానికి ఊరు పేరు లేకపోవడంతో కొంతమంది ఆ ప్రాంతవాసులు ఆరా తీయగా అసలు రంగు బయటపడి ఇది బోగస్ అంటూ ప్రచారం జరిగింది. అమాయకుల నుండి తీసుకున్న డబ్బులకు ఉద్యోగాలు ఇప్పించకపోగా వారికి తిరిగి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడం గమనించాల్సిన విషయం. ఊరు పేరు లేకుండా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని దరఖాస్తులు స్వీకరిసుండడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. సంబంధిత అధికారులు కార్యాలయంపై నిఘా పెట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేయడం గమనార్హం.

## గిరిజన ప్రాంతాల్లో ఈవిఎంల వినియోగంపై అవగాహన...

**- స్వీప్ కార్యక్రమంలో ఐటిడిఏ పివో ఎం. సూర్యతేజ...**



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు/బుట్టాయిగూడెం:** ఓటు హక్కు వినియోగంపై ప్రతిఒక్కరిలో అవగాహన ఉండటంతో పాటు తప్పనిసరిగా తమఓటు వినియోగించుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని పోలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పివో ఎం. సూర్యతేజ అన్నారు. గురువారం బుట్టాయిగూడెం మండలం పివిటిజి గ్రామమైన ముంజలూరులో నిర్వహించిన ఓటర్ల అవగాహన చైతన్య కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కు ప్రాముఖ్యతను ఆయన విశదీకరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా(ఈవిఎం) ఓటు వినియోగించుకోవడంపై గిరిజనులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు ఆయనతోపాటు పాల్గొన్నారు.

## ఘనంగా ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ సంపత్ కుమార్ పదవి విరమణ వీడ్కోలు సమావేశం



**తెలంగాణ వీణ/ఓయూ:** డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ ఆర్ .సంపత్ కుమార్ పదవి విరమణ వీడ్కోలు సమావేశాన్ని గురువారం ఉస్మానియా యూనివర్సిటీ లోని డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ప్రొఫెసర్స్, రీసెర్చ్ స్కాలర్స్ ప్రొఫెసర్ సంపత్ కుమార్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. సుదీర్ఘంగా డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో సేవలందించి విద్యార్థులను తీర్చిదిద్దారని పలువురు కొనియాడారు. నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి, ప్రొఫెసర్ డీన్ ప్రొఫెసర్ వెంకటయ్య, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీరాములు, హెచ్ ఓ డి డాక్టర్ సుధ, డివోఎస్ చైర్మన్ స్మిత, డైరెక్టర్ ప్రొఫెసర్ జాంగిర్, డాక్టర్ సమున్నత డాక్టర్ సాగర్ తో పాటు పలువురు రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నాలా పనులు నాణ్యతతో నిర్మించాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులకు ఆదేశం

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** ఎస్ఎన్డీపీ నిధులతో చేపడుతున్న నాలా పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. పనుల్లో జాప్యం జరుగకుండా వర్షాకాలంలోగా పూర్తి చేయాలని సూచించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ వడివిజన్ వరలక్ష్మినగర్, సాయి బాలాజీ, సాయి కృష్ణ కాలనీలలో జరుగుతున్న ఎస్ఎన్డీపీ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా నాలా పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ముంపు కాలనీల ప్రజల సమస్యలను పరిష్కరించడానికే యుద్ధ ప్రాతిపదికన నిధులు కేటాయించామని తెలిపారు. గతంలో వర్షం వస్తుందంటేనే ముంపు ప్రాంతాల ప్రజలు బిక్కు బిక్కు మంటూ కాలం గడిపే వారన్నారు. సమస్యను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించానని వెల్లడించారు.పనులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా జాప్యం జరిగిందని ఇకపై త్వరగా పనులు పూర్తి చేయించాలన్నారు. పనులు జరుగుతున్న ప్రాంతంలో అధికారుల పర్యావేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు. ఆమె వెంట కార్పొరేటర్లు పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, బీఆర్ఎస్ నాయకులు పెద్ద బావి ఆనంద్‌రెడ్డి, సంరెడ్డి వెంకట్‌రెడ్డి, బీమిడి జంగారెడ్డి, అధికారులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# ఓయూ ప్రొ..డా. సూర్యా ధనంజయ్ రచించిన కొంగు బంగారం గ్రంథాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**తెలంగాణ వీణ/ఓయూ:** గిరిజన కుంభమేళా "సమ్మక్క సారలమ్మ జాతర" చరిత్ర ప్రాశస్త్యం, ఆదివాసీ గిరిజన సంప్రదాయాలపైన పరిశోధనాదృష్టితో ఆచార్య సూర్యా ధనంజయ్ రాసిన "కొంగు బంగారం (సమ్మక్క, సారలమ్మ)" గ్రంథాన్ని పంచాయత్ రాజ్, శిశు సంక్షేమ శాఖామాత్యులు సీతక్క ప్రగతి భవన్ లో బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమ్మక్క సారలమ్మ జాతర చరిత్ర ప్రాశస్త్యం, ఆదివాసీ గిరిజన సంప్రదాయాల గురించి ప్రపంచానికి తెలియజేసే ఉద్దేశ్యంతో "కొంగు బంగారం (సమ్మక్క, సారలమ్మ)" అనే పేరున గ్రంథాన్ని రచించిన ఉస్మానియా తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య సూర్యాధనంజయ్ ను మంత్రి సీతక్క అభినందించారు. ప్రకృతి ఆరాధకులైన ఆదివాసీల సంస్కృతికి,



సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలైన సమ్మక్క, సారలమ్మల గురించి బయటి ప్రపంచానికి తెలిసింది చాలా తక్కువని వారి చరిత్రను, సంప్రదాయాలను రచించినట్లయితే ఆదివాసీల చరిత్రను, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసినట్లేనని మంత్రి తెలియజేశారు. ఇలాంటి రచనలు మరెన్నో రావాల్సిన అవసరం ఉందని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ ఉత్సవంగా గుర్తించవలసిన అవసరాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ ఉత్సవంగా గుర్తింపుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని తెలియజేశారు. హైకోర్టు అడ్వకేటు, పూర్వ వాణిజ్యపన్నుల అసిస్టెంట్ కమీషనర్ డా. ధనంజయ్ నాయక్, నిజాం కళాశాల సహాయాచార్యుడు డా. రాజారాం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉప్పల్ భగయత్తులో బిజెపి నాయకుడిపై కత్తులతో దాడి కేసులో కొత్త ట్విస్ట్... అటెంప్ట్ మర్డర్ హై డ్రామా,,

**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ భగాయత్ లో బిజెపి తెలంగాణ రాష్ట్ర స్వచ్ఛభారత్ అభియాన్ కన్వీనర్ ఉదయ్ భాస్కర్ గౌడ్ పై కత్తులతో దాడి కేసులో కొత్త ట్విస్ట్..ఉప్పల్ పోలీసుల ఇన్వెస్టిగేషన్ తో బయటపడ్డ కొత్త విషయాలు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో మల్కాజిగిరి డీసీపీ పద్మజ రెడ్డి మీడియా సమావేశం.... డీసీపీ పద్మజా రెడ్డి మాట్లాడుతూ పొలిటికల్ నాయకుడిగా ఎంటర్ అయిన ఉదయ్ భాస్కర్ గౌడ్, గతంలో తనపై అనేక క్రిమినల్ కేసులు ఉండటం వలన, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పర్చుకోవడం కోసం తనపై అటెంప్ట్ మర్డర్ సృష్టించుకున్న ఉదయ్ భాస్కర్ గౌడ్.. స్నేహితులు వర్కాల శివ గౌడ్, మిరపకాయల సంతోష్ రెడ్డి లతో కలిసి ప్లాన్ సెట్ చేసిన ఉదయ్ భాస్కర్ గౌడ్.. ఈనెల 24న ఈ ముగ్గురు, తెలిసిన మరో ఐదుగురితో కలిసి ఉప్పల్ బాగాయత్ లో సాయంత్రం ఫేక్ అటెంప్ట్ మర్ధర్ ని సృష్టించారు.ఉదయ్



భాస్కర్ గౌడ్ పై గతంలో నాచారం, కీసర, మాదాపూర్, మేడిపల్లి పోలీస్ స్టేషన్ లలో క్రిమినల్ కేసులు కలవు. ఓ మర్డర్ కేసులో 2018లోనే ఉదయ్ భాస్కర్ గౌడ్ పై మేడిపల్లి పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేసారు. ఈ ఫేక్ అటెంప్ట్ మర్డర్ కేసులో మొత్తం



ఎనిమిది మంది ఉండగా ఆరుగురుని అరెస్టు చేశామని మిరపకాయల సంతోష రెడ్డి, మహేష్ అనే ఇద్దరు పరారీలో ఉన్నారని వారికోసం పోలీస్ టీమ్స్ వెతుకుతున్నట్టు, ఈ ఆరుగురు నిందితుల్ని రిమాండ్‌కి తరలిస్తున్నట్లు డీసీపీ పద్మజ రెడ్డి తెలిపారు.

# గంజాయి నియంత్రణకు పటిష్ట చర్యలు...

**- వాటిని విక్రయించే వారిపై పిడి యాక్ట్ కింద చర్యలు.... - జిల్లాస్థాయి నార్కో టిక్స్ కో-ఆర్డినేషన్ ఎఫెక్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి...**

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** గంజాయి సరఫరా, వినియోగించే వారిపై 6 నెలలు పాటు కనీస జైలుశిక్ష, ఇతర చట్టపరమైన చర్యలు ఉంటాయనే విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అటువంటి చర్యలకు పాల్పడే వారిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్(ఎన్ సిఓఆర్ డి) జిల్లాస్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. గంజాయి నియంత్రణ డ్రగ్స్ అక్రమ రవాణా తదితర అంశాలపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలపై జిల్లా ఎస్పీ డి. మేరీప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయినియంత్రణలో నిఘా పెంచడంతోపాటు గంజాయి తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. గంజాయి వినియోగం డిమాండ్ తగ్గించే దిశగా పటిష్టమైన చర్యలు ఉండాలన్నారు. గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలతో పాటు విద్యార్థి దశలోనే పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన పరిచి చెడు అలవాట్లపై యువత పెడదోవ పట్టకుండా చూడాలన్నారు. ఇందుకు హైస్కూలు పాఠశాల ఉపాధ్యాయులు, పిడిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎస్ఇబి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గంజాయి అనుమానస్పద కేసుల్లో పట్టుబడిన వారికి డ్రగ్ డిఅడిషన్ సెంట్రల్ లో ఒకరోజుపాటు అవగాహన, కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. అదే విధంగా అనుమానస్పదలో షీట్లుచేర్చిన వారి కదలికలపై నిఘా వుంచాలన్నారు. ప్రస్తుతం వారు చేస్తున్న పనివివరాలను తెలుసుకొని వాటిని చేస్తున్నారో లేదో ఆరా తీయాలన్నారు. గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా ఎన్నికేసులు నమెదుచేసింది ఎంతపరిణామం స్వాధీనం చేసుకుంది పాత కొత్తకేసులకు సంబంధించి కోర్టుల్లో ఎన్ని విచారణకు వచ్చింది తదితర అంశాలపై ఈ సందర్భంగా సమావేశంలో సమీక్షిచారు. రానున్న ఎన్నికల నేపధ్యంలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పూర్తిస్థాయి నిఘా పెట్టాలన్నారు. ప్రైవేట్, ఆర్ టిసి కొరియర్ రవాణా మార్గాలపై కూడా పటిష్టమైన నిఘా









ఉంచాలన్నారు. ఏదైనా పార్శిల్ పంపే సమయంలో డెలివరీ ఫోన్ నెంబరుకు ఓటిపి ఇస్తున్న మాదిరిగానే బుకింగ్ సమయంలో కూడా ఆవిధానం ఉందేలా పరిశీలన చేయాలన్నారు. ఈ విషయంలో బహుముఖ నిఘాను ఉంచాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ గంజాయి రవాణా, సరఫరా , వినియోగం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా ఎన్ఫోర్స్మెంట్ విభాగం అధనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ ఇతర ప్రాంతాల నుంచి జిల్లామీదుగా రవాణా జరుగుతున్నదని దానిని అరికట్టేందుకు పూర్తిస్థాయి దాడులు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. 2019 నుండి ఇప్పటి వరకు 145 కేసులను నమోదుచేసి 516 మందిని అరెస్టుచేసినట్లు వివరించారు. వీరిలో 99 మంది సరఫరాదారులు కాగా 171 మంది వినియోగదారులు, 240 మంది రవాణాదారులు ఉన్నారన్నారు. కళాశాలలు తదితర విద్యాసంస్థల్లో గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, కమిటీ సభ్యులు దేవి, దీక్షత, డా. చంద్రహాస్, డి. ధనిష్టబత్తుల, అడ్వకేట్ కె. సత్యనారాయణ, డిఇఓ ఎస్. అబ్రహాం, ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ అబీబ్ భాషా, జిల్లా ప్రజా రవాణాధికారి ఎన్ విఆర్ వర ప్రసాద్, ఎన్ టిసిపి సైకలాజిస్ట్ కె. సిహెచ్ వీర్రాజు, డ్రగ్ ఇన్స్పెక్టర్ డా. జె. బాలు, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ధామ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల



**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్‌లోనీ కావేరి నగర్ కల్వర్టు దగర కుమ్మరి సంఘం వైకుంఠ ధామం పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ పనులు సకాలంలో పూర్తి చేయాలని, పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ని ఆదేశించడం జరిగింది. అదే విధంగా అధికారులు పనులు జరిగే సమయంలో రోజు పర్యవేక్షించలని ఆదేశించడం జరిగింది అదే విధంగా పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు వైకుంఠ ధామం అందుబాటలోకి తేవాలని ఆదేశించడం జరిగింది,జిహెచ్ఎంసి ఎలక్షన్ లో భాగంగా ఇచ్చిన మాట నిలబెటుకున కార్పోరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ కి కుమ్మరి సంఘం నాయకులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు,కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ ఈ రాజ్కుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , ఎదుల కొండల్ రెడ్డి , జి.ఎస్ కోకొండ జగన్ , ముద్దాం శ్రీనివాస్ యాదవ్ ,బాణాల నారాయణ్ రెడ్డి , శ్యామ్, బాలు ,కుమ్మరి సంఘం నాయకులు గుమిదేలి మల్లేష్ ,పెంటయ్య , యాదయ్య అశోక్ ,భాస్కర్ , మొదలగు వారు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డ్ రూమ్ తాళాలు పగలగొట్టి చోరీకి యత్నం




**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డ్ రూమ్ తాళాలు పగలగొట్టి చోరికి యత్నం, కూకట్ పల్లి సి ఐ తెలిపిన వివరాల ప్రకారం, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కి ఎప్పటి లాగానే తేదీ బుధవారం నాడు విధులు ముగించుకొని ఆఫీస్ కి తాళము వేసి వెళ్లిన ఉద్యోగులు. ఉదయం ఆఫీస్ కి వచ్చిన సమయంలో రికార్డ్ రూం తాళాలు పగులగొట్టబడి ఉండటం గుర్తించిన ఉద్యోగులు.అయితే అర్థ రాత్రి సమయం లో గుర్తుతెలియని వ్యక్తులు ఆఫీస్ లోకి చొరబడి రికార్డ్ రూం తాళాలు పగుల గొట్టి ఉండవచ్చు అని, ప్రశాంత్ నగర్ లోని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ సతీష్, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టుగా వెల్లడించిన కూకట్ పల్లి పోలీసులు. ఇప్పటి వరకు అయితే ఇప్పటి వరకు ఏటువంటి రికార్డ్స్ పోయినట్టు గా గుర్తించ బడలేదనీ తెలియజేశారు.

# మల్లికార్జున స్వామి వారి ప్రతిష్ట మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం లో ఐదవ రోజు స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వీరికి ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి, వేదపండితులతో కలిసి పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. మొదట శ్రీ స్వామి వారి దర్శనమనంతరం చండీ హెూమం పూర్ణాహుతి లో పాల్గొన్నారు. స్వామి వారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్ర పటంతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీ గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఐశ్వర్య పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడండి: తుంగతుర్తి రవి





**తెలంగాణ వీణ/ఉప్పల్:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని 3వ డివిజన్ లో సాయి ఐశ్వర్య కాలనీ లో కోర్ట్ పరిధిలో ఉన్న పార్క్ స్థలాన్ని కొంత మంది వ్యక్తులు వాటిని పెండింగ్ డాకుమెంట్స్ పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. వాటిపై వెంటనే విచారణ జరిపి ఆ ప్లాట్లని రద్దు చేసి పార్క్ స్థలానికి హద్దులు పెట్టి కంచె వేయవలినిందిగా, మున్సిపల్ కమిషనర్ త్రిళేశ్వర్ రావు ని కోరడం జరిగింది. తదనంతరం నారపల్లిలోని సబ్ రిజిస్ట్రార్ కి డాకుమెంట్స్ రద్దు చేయాలని వినతిపత్రం ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి 3 వ డివిజన్ ఇంచార్జి సుదర్శన్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ ఎన్ కే దుర్గ భాస్కర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఇంద్ర రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు అతీష్ బాబు చేతుల మీదుగా మల్లంపేట ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పరీక్ష ప్యాడ్ల పంపిణీ





**తెలంగాణ వీణ/దుండిగల్:** మల్లంపేట ప్రభుత్వ పాఠశాలలో అతిష్ బాబు సోను ఆధ్వర్యంలో ఉచిత పరీక్ష ప్యాడ్ల పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో అతిష్ బాబు మాట్లాడుతూ రానున్న రోజుల్లో దుండిగల్ మండల ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల అభిన్యుతి కోసం మల్క కొమరయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తానని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా మల్క కొమురయ్య ఫౌండేషన్ ద్వారా మల్క కొమురయ్య చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు ఎంతో మందికి ఆదర్శమని ఈ పరీక్ష ప్యాడ్ల పంపిణీ కార్యక్రమము తనకెంతో సంతృప్తినిచ్చిందని భవిష్యత్తులో దుండిగల్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ పరీక్షల సమయంలో పేద విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన మల్క కొమరయ్యకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు పదవ తరగతి మూల స్తంభం

## - మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి - కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు





**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డులో గల జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో అల్లూరి సీతారామరాజు జ్ఞాపకార్థం క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో, పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థినీ, విద్యార్థులు 92 మందికి ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, పెన్నులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కుమార్ తో కలిసి అందజేసిన, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు .ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థుల జీవితానికి మూలస్తంభం లాంటిదని పట్టుదల క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, మంచి మార్కులతో విజయాలను అందుకోవాలని అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# తార్నాకలలో ఓ ఇంట్లో అగ్నిప్రమాదం....

## - సుమారు రూ.30లక్షల ఆస్తినష్టం

**తెలంగాణ వీణ/తార్నాక:** తార్నాక స్ట్రీట్ నెం.1లో ఓ ఇంట్లో విద్యుత్ షాక్ కారణంగా గురువారం అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో ఇంటికి తాళాలు వేసి ఉండటంతో ఎవరు వెళ్లేందుకు వీలుకాకపోవడంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా కాలిబూడిద అయ్యింది. మంటల్లో 7 తులాల భంగారు వస్తువులు, రూ. 5 లక్షల నగదు, రెండు ఏసీలు, టీవి, ఫర్నిచర్, మియాపూర్ స్థలం డాక్యూమెంట్, నిత్యావసర వస్తువులు, దుస్తులతో పాటు ఇల్లు పూర్తిగా కాలిబూడిద అయ్యిందని ప్రమాదంతో సర్వం కోల్పోయానని బాదితురాలు స్మిత కోటేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు ఫిర్యాదుతో అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. కాని అప్పటికే విలువైన వస్తువులన్ని కాలి బూడిదయ్యాయి. సర్వం కోల్పోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఘటనా స్థలానికి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు త్రినేత్ర గౌడ్, బిజేపీ నాయకులు వెంకటేష్ గౌడ్, ఆకుల శ్రీనివాస్ చేరుకొని వరిస్థితిని తెలుసుకున్నారు. మా స్నేహితురాలి ఇంట్లో అగ్ని ప్రమాదం జరగడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మా స్నేహితురాలు స్మిత ను వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరిన బీ ఆర్ ఎస్ నాయకురాలు వసంత.. బీ ఆర్ఎస్ నాయకులు సిహెచ్ సునీల్ ముదిరాజ్, మల్కరి పద్మ, వసంత, విజయ. శైలజ, మానస, సుజాత, గాయత్రితో పాటు వలువురు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వార బాదితులకు సహాయం అందేవిధంగా చూస్తామని చెప్పారు.



# మంత్రి దామోదర్ రాజనర్సింహ కూతురు పెళ్లికి హాజరైన గవర్నర్ తమిళసై, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** హైదరాబాద్ జేఆర్సీ కన్వెన్షన్ లో జరిగిన ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనరసింహ కూతురు త్రిష –మణికంఠ వివాహ వేడుకకు హాజరై వధూవరులును ఆశీర్వదించిన రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ ,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

# సీతారామాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ముఖ్యఅతిథిగా తుంగతుర్తి రవి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో 18 వ డివిజన్‌లోని రామాలయం లో శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి కాలనీ వాసులు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరై పూజా కార్యక్రమం లో పాల్గొన్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి .ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు కుర్ర శ్రీకాంత్ ఆలయ కమిటీ సభ్యులు,గణేష్ నేత ,మురళి, జంగారెడ్డి,శ్రీకాంత్, విక్రమ్,సాయి, అనిల్, కుండలిక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చిలుక నగర్ డివిజన్లో 11వ టైలర్స్ డే వార్షికోత్సవం





**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిలకనగర్‌లో 11వ టైలర్స్ డే వార్షికోత్సవం సందర్భంగా టైలర్ షాపుల యజమానులు అందరూ కలిసి నిర్వహించుకున్నారు, షాపు యజమానుల కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా జరుపుకున్నామని అన్నారు. అధ్యక్షులు ఏ సుదర్శన్, ఉపాధ్యక్షులు పి సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి ఎం శ్రీకాంత్, కార్యదర్శి కోశాధికారి రాము ఆర్గనైజర్ సెక్రెటరీ అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ టు నాగేశ్వర్ ముఖ్య సలహాదారులు డి ఇమామ్ సాహెబ్ బి రమేష్ సయ్యద్ అస్కార్ ఎస్ మధు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వై.కె. డిజైనర్ ఫ్యాబ్రిక్స్ స్టూడియో ప్రారంభించిన యాంకర్ రవి, రాకింగ్ రాకేష్

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** ప్రతి ఒక్కరికీ ఆధునిక ఫ్యాషన్ అందించాలనే లక్ష్యంతో జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ సమీపంలోని హైదర్‌నగర్‌లో గల వై.కె. డిజైనర్ ఫ్యాబ్రిక్స్ స్టూడియోను ప్రముఖ టాలీవుడ్ యాంకర్ రవి, జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. వై.కె. డిజైనర్ ఫ్యాబ్రిక్ స్టూడియో చాలా కాలం నుంచి తెలుసు. నాకు ఎప్పటినుంచో ఈ స్టూడియో మంచి ఔట్ లుక్ డిజైన్స్ అందిస్తుంది. మనకు నచ్చిన విధంగా బడ్జెట్‌లో మంచి డిజైన్స్ ఇక్కడ మనకు దొరుకుతాయి అని రవి తెలిపారు. ఇక రాకింగ్ రాకేష్ మాట్లాడుతూ.. వై.కె. డిజైనర్ ఫ్యాబ్రిక్స్ స్టూడియో చాలా కాలం నుంచి తెలుసు. వీళ్ళ దగ్గర అని విధాలా డిజైన్లు ఉంటాయని వెల్లడించాడు.



## గురుకుల డిగ్రీ లెక్చరర్‌గా తేజస్విని



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ హేమచందర్ తార దంపతుల కుమార్తె తేజస్విని గురుకుల డిగ్రీ లెక్చరర్ గా సెలెక్ట్ అయ్యింది. పాఠశాల స్థాయి నుండి ప్రతిభ కలిగిన తేజస్విని ఎస్ ఈటి, ఎన్ ఇ టి, సి ఎస్ ఐ ఆర్, జె ఆర్ ఎఫ్, జి ఎ టి ఈలో ప్రతిభ చూపించారు. ప్రస్తుత యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో కెమిస్ట్రీ విభాగంలో పరిశోధన కొనసాగిస్తూనే డిగ్రీ లెక్చరర్ గా సెలెక్ట్ కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మార్చి మూడో తేదీన జరిగే పల్స్ పోలియో విజయవంతం చేయాలి



**తెలంగాణ వీణ/చింతలపూడి:** మార్చి మూడో తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లింగపాలెం మండలం కే గోకవరం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ఆర్ కృష్ణ కిషోర్ పిలుపునిచ్చారు.గురువారం వ్యాక్సినేటర్లతో నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు బిడ్డలకు పోలియో చుక్కలు అందించే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.ఆరోగ్య విస్తరణ అధికారి హుస్సేన్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో ఐసిడి ఎస్ సిబ్బందిని స్వచ్ఛంద సంస్థలను సమాజంలో అందరినీ భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండలంలోని ప్రగడవరం వైద్య సిబ్బంది తో అవగాహన ర్యాలీ నిర్వహించారు.డాక్టర్ అభిద, ఉమామహే శ్వరరావు, రాణి రూట్ ఆఫీసర్స్ విష్ణుమూర్తి, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## నూతన వంతెనను ప్రారంభించిన ఎంపీ కోటగిరి శ్రీధర్



**తెలంగాణ వీణ /చింతలపూడి:** చింతలపూడి మోడల్ కాలనీలో నూతనంగా నిర్మించిన వంతెన ను ప్రారంభించిన ఏలూరు పార్లమెంటు సభ్యులు కోటగిరి శ్రీధర్, చింతలపూడి సమన్వయకర్త కంభం విజయరాజు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ నాగకుమార్ ఆకస్మిక మృతి

### - ఎపీయుడబ్ల్యుజె వైస్ ప్రెసిడెంట్ అజాద్ చింతలపూడి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు సంతాపం

**తెలంగాణ వీణ/జంగారెడ్డిగూడెం:** జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎపీయుడబ్ల్యుజె ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్.వి. నాగకుమార్(54) ఆకస్మికంగా మృతి చెందారు. నాగకుమార్ ఆంధ్రభూమి బుట్టాయిగూడెం విలేఖరిగా సుదీర్ఘకాలం పనిచేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో పలు ఛానళ్ళకు విలేఖరిగా పనిచేశారు. ఎపీయుడబ్ల్యుజె ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా శాఖ కోశాధికారిగా, సహాయ కార్యదర్శిగా, స్టేట్ కౌన్సిల్ సభ్యునిగా యూనియన్ కు సేవలు అందించారు. ఫ్రీ లాన్సర్ అక్రెడిటేషన్ మంజూరు కాగా, తెచ్చుకోవడానికి నాగకుమార్ బుధవారం విజయవాడ వెళ్ళారు. విజయవాడ బస్ కాంప్లెక్స్ లో వాష్ రూమ్ కు వెళ్ళి, అక్కడ పడిపోయి మృతి చెందారు. నాగ కుమార్ కు భార్య, ఇద్దరు కుమారులు. గురువారం జంగారెడ్డిగూడెంలో నాగకుమార్ నివాస గృహం వద్ద పార్థీవ దేహాన్ని పలువురు యూనియన్ నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. పాత్రికేయుడిగా ఏజన్సీ, మెట్ట ప్రాంతాల్లో నాగ కుమార్ విశేష సేవలు అందించారు అని జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్ అజాద్ అన్నారు. నాగ కుమార్ మృతి పాత్రికేయ లోకానికి తీరని లోటని అజాద్ అన్నారు.అనంతరం పట్టణ స్మశాన వాటికలో నాగ కుమార్ పార్థీవ దేహానికి అంత్యక్రియలు జరిగాయి. కాగా నాగ కుమార్ మృతికి ఐ.జె.యు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, పలువురు పట్టణ ప్రముఖులు సంతాపం తెలిపారు.

# విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి

### - ప్రముఖ సినీనటి గీతా సింగ్
### - ఘనంగా ముగిసిన తెలంగాణ బాలోత్సవ్










**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** విద్యార్థులు కష్టపడి చదవడమే కాకుండా తమ సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలని అందుకోసం చదువుల యందే కాకుండా ఆటపాటల యందు కూడా క్రియాశీలక పాత్ర వహించాలని అందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గురుతర బాధ్యత వహించి విద్యార్థులను ఆ దిశగా నడిపించాలని అప్పుడే మానసిక విల్లాసం సర్వతోముకాభివృద్ధి జరిగి విద్యార్థులు తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని. అందుకు ఇలాంటి బాలోత్సవ్ లాంటి వేదికలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ సినీనటి గీతా సింగ్ ఉద్ఘాటించారు. గత మూడు రోజులుగా కొత్తగూడెం సింగరేణి సి ఈ ఆర్ క్లబ్ లో అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ బాలోత్సవ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో తెలంగాణ బాలోత్సవ్ సంబరాలు జరిగాయి. ముగింపు వేడుకల సందర్భంగా గీతాసింగ్ పాల్గొని ప్రసంగించారు. ఇంతటి అద్భుతమైన తెలంగాణ బాలోత్సవ్ లాంటి వేదికలకు తాను హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నాననిఅందుకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందిస్తున్నానని ఎంతో బిజీగా ఉన్నా కూడా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆహ్వానం మేరకు హైదరాబాదు నుండి ఇక్కడికి విద్యార్థినీ విద్యార్థులను ఆశీర్వదించడానికి విచ్చేశానని అందర్నీ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఘనమైన కార్యక్రమాన్ని గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఎంతైనా అభినందనీయులని ప్రశంసించారు. అనంతరం గౌరవ అతిథిగా విచ్చేసిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ సభకు అధ్యక్షత వహించిన ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్లు మాట్లాడుతూమారుతున్న కాలానికి అనుగుణంగా తల్లిదండ్రులు తమ విద్యార్థులను ఆటపాటల యందు కూడా ప్రోత్సహించాలని సమాజానికి విలువలతో కూడిన విద్య అవసరమని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి ఇటువంటి బాలోత్సవ్ లాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని ఎంతో కష్టనష్టాలతో ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని ఇందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సమాజము ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ స్వయంగా రచించిన అపరబాలు అల్లిశంకర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమారులు సంయుక్తంగా గానం చేసిన "బాలోత్సవ్ ఇది బ్రహ్మోత్సవం తెలంగాణ బాలోత్సవ్" అనే గీతం సీడిని ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. మాజీ కౌన్సిలర్ కళాకారుడు దూడల బుచ్చయ్య దొడ్డి కొమరయ్య వేషధారణలో వచ్చి అందరిని అలరించారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు మెమెంటోలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా హైదరాబాదు నుండి విచ్చేసిన శృతిలయ ఆర్ట్స్ అకాడమీ అధినేత గాన కోకిల ఆమని అక్కయ్య ఆధ్వర్యంలో ఆమని అల్లి శంకర్ స్వర కిరీటి సుభాష్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్లు ఆలపించిన గీతాలు అందర్నీ అలరించాయి. వైభవంగా విద్యార్థినీ విద్యార్థులు అందరినీ ఆలోచింపజేసే విధంగా అటహాసంగా నడిచిన తెలంగాణ బాలోత్సవ్ వేడుకల పోటీలువిద్యార్థినీ విద్యార్థుల కేరింతలతో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటి గీతా సింగ్. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటుతెలంగాణ బాలోత్సవ్ కన్వీనర్ రిటైర్డ్ సింగరేణి జిఎం అందెల ఆనందరావు ప్రముఖ న్యాయవాది మాజీ టిఎస్ఆర్టిసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ శ్రీ మెండు రాజమల్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లూరి నాగరాజుసినీ నటులు నిర్మాత దర్శకులు రావిపల్లి రాంబాబు సినీ నటులు దర్శకులు ప్రభంజన్ వెంకట అప్పారావు సీనియర్ సినీ జర్నలిస్ట్ కళాపత్రిక ఎడిటర్ మహమ్మద్ రఫీ సినీ కొరియోగ్రాఫర్ రామన్న సినీ ఆర్ట్ డిజైనర్ వెంకటరమణ రైఫిల్ సినిమా నిర్మాత దర్శకుడు వెంకట్ రామల్ల సినీ నటులు నిర్మాత దర్శకులు సౌండ్ ఇంజనీర్ సుభాకర్ శృతిలయ ఆర్ట్స్ అధినేత గాన కోకిల ఆమని ఆదర్శ ఫౌండేషన్ అధినేత సమావేశ సేవకులు కుసుమ భోగరాజు ప్రముఖ వైద్యురాలు డాక్టర్ మద్దెల రాజ్యలక్ష్మి హైదరాబాదు నుండి విచ్చేసి అందర్నీ మూడు రోజులు అలరించిన ప్రముఖ సినీ టీవీ యాంకర్ కొత్తగూడెం కళామతల్లి ముద్దుబిడ్డ నీరజారెడ్డిసినీ డిస్ట్రిబ్యూటర్ ప్రభాకర్ రాజురాజకీయ ప్రముఖులు మల్లెల రామ నాథం చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతోటి పాల్ కొదురుపాక రాజేంద్రప్రసాద్ సురేందర్ బాలాజీ చిత్రపురి సొసైటీ సభ్యులు తాండూరు ధనరాజు అపరబాలు అల్లి శంకర్ జడ్జిలుగా వ్యవహరించిన గుమలాపురం సత్యనారాయణ సుధాకర్ బాలు మునీల మల్లెల ఉషారాణి రామన్న ఆంజనేయ ప్రసాద్ ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్ శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

---

# చదువు ఉంటేనే భవిష్యత్తు

### - త్రివేణీ కృష్ణవేణి కాలేజీ చైర్మన్ కోటేశ్వరరావు
### - విలువలతో కూడిన విద్య అవసరం: సాబిర్







**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** చదువు డబ్బు సంపాదించడానికి సాధనం కాదని చదువు మనిషిని మానవతా విలువలు కలిగిన మనిషిగా మలిచే సాధనం కావాలని త్రివేణి కృష్ణవేణి ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ యం.కోటేశ్వరరావు అన్నారు. స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో జరిగిన వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విలువతో కూడిన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ పార్టీ సెక్రటరీ సాబీర్ పాషా మాట్లాడుతూ పేదరికం చదువుకు ఆటంకం కాదని అంబేద్కర్ ఏపీజే అబ్దుల్ కలాం పేదరికాన్ని ఎదురించి ప్రపంచ మేధావులుగా నిలిచారని వారిలా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ప్రకృతి సహజమైన వాతావరణంలో అందరికీ అందుబాటులో ఉన్న ఫీజులతో నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తున్న మోడ్రన్ ఇఖ్రా యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, ఆడపిల్లల చదువు, దేశ సరిహద్దుల్లో సైనికుల సేవ మొదలగు వివిధ అంశాలపై విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు దస్తగిరి, జాన్ జోహార్, కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్, ఖలీల్ అహ్మద్, అబ్దుల్ సమద్, ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, ప్రసన్న, ప్రీతి, లతీఫా, శీరీషా, సల్మా, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడినే నాయకుడై వస్తున్న వరంగల్ పార్లమెంట్ బరిలో డాక్టర్ బరిగెల రమేష్



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం నుండి విభజన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ఏర్పాటుకు విశేష కృషి చేసి వైద్య విభాగంలో ఉన్న అన్ని సంఘాలను ఏకం చేసి ఒకే తాటిపై నడిపించి,అన్ని వైద్య సంఘాలతో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ మెడికల్ జాక్ ఏర్పాటు చేసి ఆ ఏర్పడిన మెడికల్ జాక్ కి ఫౌండర్ ,చైర్మన్ గా ఉండి స్వరాష్ట్రం కోసం బరి గీసి కొట్లాడిన అని ఇక సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అభివృద్ధికి వరంగల్ పార్లమెంట్ టికెట్ బరిలో కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో ఉన్నానని ఎన్నో త్యాగాలు చేసి ఉద్యమం చేసిన తనకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం తప్పకుండా నాకే ఇస్తుందనే నమ్మకం విశ్వాసం ఉన్నాయని ఉద్యమకారుడు ఉస్మానియా మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ బరిగెల రమేష్ అన్నారు గురువారం హన్మకొండలో డాక్టర్ బరిగెల రమేష్ మాట్లాడుతూ తనది వెల్లంపల్లి గ్రామ పరకాల మండలం హన్మకొండ జిల్లాకు చెందిన ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారినిగా వెల్లంపల్లి నడికూడ హన్మకొండ లో విద్యాబ్యాసం పూర్తి చేసి జఫర్ ఫుడ్ స్టేషన్ ఘనపూర్ మండలాల్లో మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తానని దానితో నాకు జిల్లాలోని అన్ని మండలాల్లో ఉద్యమ నాయకులు ప్రజా సంఘాలు యువజన సంఘాలు విద్యార్టీ మహిళా సంఘాలతో అనుబంధం ఉందని ఆయా సంఘాలతో కలిసి పని చేసానని ముఖ్యంగా ప్రజలతో విస్తృతమైన పరిచయాలు ఉన్నాయని తెలంగాణ ఉద్యమంలో సహచరుడు కోదండరామ్ పిలుపులో భాగస్వామ్యం అవుతూ మెడికల్ జాక్ పక్షాన అనేక పోరాటాలు చేశామని నాలాంటి ఉద్యమకారులను ఆదరించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నాకే వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయిస్తుందని ధీమా వ్యక్త పరిచారు.ఇప్పటికే ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రిమండలిని తెలంగాణ ఉద్యమకారులని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగస్తులు ప్రజా కుల సంఘాల నాయకులు తనకు మద్దతుఇస్తున్న విషయం గుర్తు చేసారు అందరి మద్దతు ఉన్న తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా తప్పకుండా అవకాశం కల్పిస్తుందని అటు పార్టీ ఇటు ప్రజల ఆధారణతో భారీ మెజారిటీతో గెలుస్తానని డాక్టర్ బరిగెల రమేష్ తెలిపారు.

# పాండ్యా బ్రదర్‌కు షాక్.. లక్నో వైస్ కెప్టెన్‌గా విండీస్ చిచ్చరపిడుగు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ మరో నెల రోజుల్లో తెరలేవనుంది. దాంతో, అన్ని ఫ్రాంచైజీలు టైటిల్ వేట కోసం వ్యూహాలు పన్నుతున్నాయి. ఈ సమయంలో లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యాకు షాకిస్తూ.. వెస్టిండీస్ చిచ్చరపిడుగు నికోలస్ పూరన్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది.కెప్టెన్ కేఎల్ రాహుల్, పూరన్ కలిసి ఉన్న ఫొటోను గురువారం లక్నో మేనేజ్‌మెంట్ తమ ఎక్స్ పోస్ట్ చేసింది. అందులో ఈ స్టార్ ఆటగాళ్లు లక్నో జెర్సీతో పోజిచ్చారు. దానికి 'రాహుల్, పూరన్ .. ఈ సీజన్ ఎంతో ప్రత్యేకంగా ఉండనుంది' అంటూ క్యాప్షన్ రాసింది.

# చైనాలో మరో విశ్వ సమరం.. బీజింగ్‌లో ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్

ఆసియా దేశం చైనా మరో ప్రతిష్ఠాత్మక టోర్నీకి ఆతిథ్యమివ్వనుంది. నిరుడు 19వ ఆసియా క్రీడలను నిర్వహించిన చైనా తాజాగా వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ -2027హక్కులను దక్కించుకుంది. ఈ విషయాన్ని గురువారం వరల్డ్ అథ్లెటిక్స కౌన్సిల్ వెల్లడించింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత సమ్మర్ ఒలింపిక్స్ 2008, వింటర్ గేమ్స్ 2022ను బీజింగ్ విజయవంతంగా నిర్వహించింది.దాంతో, గ్లాస్గో లో జరిగిన 234వ ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ సమావేశంలో బీజింగ్‌కు 2027లో జరుగబోయే ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ హక్కులు కట్టబెట్టాలని నిర్ణయించింది.'ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ హక్కులు దక్కించుకున్నందుకు బీజింగ్‌కు అభినందనలు. పుష్కర కాలం తర్వాత చైనాలో 15వ ఎడిషన్ పోటీలు జరుగనున్నాయి.



నిరుడు వాండా డైమండ్ లీగ్ బ్రాడ్‌కాస్ట్‌ను చైనా లో 3,689 మిలియన్ల మంది చూశారు. గతంలో వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ పోటీలకు అతిథ్యమిచ్చిన నాలుగు దేశాలు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగినవే. ఇప్పుడు ఆ జాబితాలో చైనా చేరింది. ఇంతకుముందు అమెరికా, యూరోపియన్ యూనియన్, జపాన్‌లు ఈ పోటీలకు ఆతిథ్యమిచ్చాయి' అని వరల్డ్ అథ్లెటిక్స్ అధ్యక్షుడు సెబాస్టియన్ కొయె ఓ ప్రకటనలో తెలిపాడు.

## మరో రెండు పోటీలకు..

ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ కంటే ముందే చైనా మరో రెండు పోటీలకు ఆతిథ్యమిస్తోంది. నాన్జింగ్ నగరంలో వరల్డ్ ఇండోర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్, ఈ ఏడాది ఏప్రిల్‌లో షాంఘై, గ్జియాబెన్ పట్టణాల్లో డైమండ్ లీగ్ టోర్నీలు జరుగనున్నాయి.

# ఆ భారత పేసర్ నాకు స్ఫూర్తి.. వరల్డ్ క్లాస్ బౌలర్ అతడే



ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్ 41 ఏండ్ల వయసు లోనూ సత్తా చాటుతున్నాడు. భారత పర్యటనలో కుర్ర పేసర్లకు దీటుగా బౌలింగ్ చేస్తూ వికెట్లు పడగొడుతున్నాడు. లేటు వయసులోనూ ఫిట్‌నెస్ కాపాడుకుంటూ మైదానంలో మెరుపు ఫీల్డింగ్‌తో ఆకట్టుకుంటున్నాడు. 700ల క్లబ్‌లో చేరేందుకు రెండు వికెట్ల దూరంలో ఉన్న అండర్సన్ తాజాగా సంచలన విషయం చెప్పాడు. తనకు భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ స్ఫూర్తి అని జిమ్మీ అన్నాడు.'బౌలర్లలో నాకు జహీర్ ఖాన్ స్ఫూర్తి. అతడి బౌలింగ్ వీడియోలను ఇప్పటికీ చూస్తాను. అతడు రివర్స్ సింగ్ ఎలా చేస్తాడు? రనప్ పూర్తి చేసే సమయంలో అతడు బంతిని ఎలా దాచిపెడతాడు? వంటివి బాగా గమనించేవాడిని. జహీర్‌లా బౌలింగ్ చేయడం నేర్చుకొని, భారత పర్యటనలో అచ్చం తనలా బౌలింగ్ చేసేవాడిని' అని అండర్సన్ వెల్లడించాడు.

# పాటిదార్‌పై వేటు.. టెస్టుల్లో పడిక్కల్ అరంగేట్రం ఫిక్స్!



ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత జట్టు ప్రయోగాలకు సిద్ధమవుతోంది. నామమాత్రమైన ఐదో టెస్టులో అయినా ఆడతాడనుకున్న కేఎల్ రాహుల్ ఇంకా ఫిట్‌నెస్ సాధించలేదు. దాంతో, అతడి స్థానంలో యువ ఆటగాడు దేవ్‌దత్ పడిక్కల్‌ను ఆడించాలని కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ భావిస్తున్నారు. వరుసగా మూడు టెస్టుల్లో విఫలమైన రజత్ పాటిదార్ స్థానంలో పడిక్కల్ జట్టులోకి వస్తాడని సమాచారం.అదే జరిగితే ఈ సిరీస్‌లో అరంగేట్రం చేసిన నాలుగో భారత ఆటగాడిగా పడిక్కల్ రికార్డు సృష్టిస్తాడు. రాంచీ టెస్టులో సర్ఫరాజ్ ఖాన్, రజత్ పాటిదార్, ధ్రువ్ జురెల్‌లు డెబ్యూ క్యాప్ అందుకున్న విషయం తెలిసిందే. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో కుర్రాళ్లు అదరగొడుతున్నారు.అరేంగేట్రం కుర్రాడు ధ్రువ్ జురెల్ రాంచీలో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు.అయితే.. పాటిదార్ మాత్రం తేలిపోయాడు. వరుసగా చాన్స్‌లు ఇచ్చినా ఆరు ఇన్నింగ్స్‌ల్లో 64 పరగులతో నిరాశపరిచాడు. దాంతో, అతడి స్థానంలో పడిక్కల్‌ను ఆడించాలనే డిమాండ్‌లు ఎక్కువయ్యాయి. కర్నాటకకు చెందిన పడిక్కల్ గత కొంత కాలంగా దేశవాళీ క్రికెట్, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో దంచికొడుతున్నాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ భారీ ఇన్నింగ్స్‌లు ఆడగలడు. దాంతో, ధర్మశాలలో అతడు డెబ్యూ క్యాప్ అందుకోవడం ఖాయమనిపిస్తోంది.

# ఫైనల్లో పుణెరి పల్టాన్

**హైదరాబాద్ :** పుణెరి పల్టాన్ ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్ ఫైనల్లోకి ప్రవేశించింది. బుధవారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన సెమీఫైనల్లో మూడు సార్లు ఛాంపియన్ పట్నా పైరేట్స్‌పై పుణెరి పల్టాన్ 37-21తో ఘన విజయం సాధించింది. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన పుణెరి పల్టాన్ సెమీఫైనల్లోనూ అదే జోరును కనబరిచింది. పుణెరి పల్టాన్ ఆటగాళ్లలో అస్లాం ఇనాందార్ (7), పంకజ్ మోహిత్ (7) రాణించారు. పట్నా పైరేట్స్ తరఫున సచిన్ (5), మంజిత్ (4) మెరిసినా.. ఆ జట్టుకు పరాజయం తప్పలేదు. ప్రొ కబడ్డీ లీగ్‌లో రెండోసారి టైటిల్ పోరుకు చేరుకున్న పుణెరి పల్టాన్.. శుక్రవారం జరిగే ఫైనల్లో రెండో సెమీఫైనల్ విజేతతో తలపడనుంది. తొలి రైడ్‌లోనే అస్లాం ఇనాందార్ పాయింట్ తీసుకొచ్చి పుణెరి పల్టాన్ పాయింట్ల ఖాతా తెరిచాడు.అస్లాం ఇనాందార్‌కు పంకజ్ మోహిత్ సైతం జతకలవటంతో పుణెరి పల్టాన్ దూసుకెళ్లింది. ప్రథమార్థం ఆట ముగిసే సమయానికి 20-11తో 9 పాయింట్ల భారీ ఆధిక్యంలో నిలిచింది. ఇక సెకండ్ హాఫ్‌లో పట్నా పైరేట్స్ పుంజుకునేందుకు ప్రయత్నం చేసినా ఫలించలేదు. ఆ జట్టు తరఫున స్టార్ రైడర్ సచిన్ నాలుగుసార్లు మాత్రమే కూతకెళ్లి పాయింట్లు తీసుకొచ్చాడు. డిఫెండర్ మంజిత్ సైతం కూతకెళ్లి నాలుగు పాయింట్లే సాధించాడు. డిఫెండర్ సందీప్ కుమార్(మూడు ట్యాకిల్స్) సైతం అంచనాలను అందుకోలేకపోయాడు. మరోవైపు పుణెరి పల్టాన్ సమిష్టి ప్రదర్శనతో ఆద్యంతం ఆధిక్యంలో కొనసాగించింది. మోహిత్ గోయత్ కండ్లుచెదిరే డూ ఆర్ డై రెయిడ్‌లో మెరవటంతో పుణెరి పల్టాన్ మరింత దూకుడు కొనసాగించింది. దీంతో 37-21తో భారీ తేడాతో పట్నా పైరేట్స్‌పై విజయం సాధించింది.




# రాహుల్ ఔట్.. బుమ్రా ఇన్.. ధర్మశాల టెస్టుకు జట్టును ప్రకటించిన బీసీసీఐ



స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మిగిలిఉన్న ఐదో టెస్టుకు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. మార్చి 7 నుంచి ధర్మశాల వేదికగా మొదలుకాబోయే ఈ టెస్టులో ఆడతాడనుకున్న మిడిలార్డర్ బ్యాటర్ కేఎల్ రాహుల్.. తొడ కండరాల గాయంతో ఇబ్బందిపడుతుండటంతో బీసీసీఐ అతడిని ఈ టెస్టులో కూడా పరిగణనలోకి తీసుకోలేదు. నాలుగో టెస్టులో విశ్రాంతి తీసుకున్న స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా తిరిగి జట్టుతో చేరనున్నాడు.ఈ రెండు మార్పులతో పాటు నాలుగో టెస్టు వరకూ జట్టుతోనే ఉన్న వాషింగ్టన్ సుందర్‌ను బీసీసీఐ రిలీజ్ చేసింది. అతడు రంజీట్రోఫీలో భాగంగా మార్చి 2 నుంచి ముంబైతో జరుగబోయే సెమీస్ మ్యాచ్ కొరకు తమిళనాడుకు ఆడనున్నాడు. ఈ మూడు మార్పులు తప్ప భారత జట్టులో మార్పులేమీ లేవు. ఇదిలాఉండగా హైదరాబాద్ టెస్టులో ఆడి ఆ తర్వాత గాయంతో వెనుదిరిగిన కేఎల్ రాహుల్ త్వరలోనే లండన్ వెళ్లనున్నట్టు బీసీసీఐ ప్రకటనలో వెల్లడించింది.

# మైదానంలో అసభ్యకర ప్రవర్తన.. స్టార్ ఫుట్‌బాలర్‌పై నిషేధం



స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో భారీ షాక్ తగిలింది. మైదానంలో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు అతడిపై ఒక మ్యాచ్ నిషేధం పడింది. అంతేకాదు రూ. 2 లక్షల జరిమానా కూడా చెల్లించనున్నాడు. సౌదీ అరేబియా లీగ్‌లో భాగంగా ఫిబ్రవరి 25న అల్ నస్రీ, అల్ షాబాద్ జట్లు తలపడ్డాయి.మ్యాచ్ సమయంలో కొందరు మెస్సీ మెస్సీ అంటూ నినాదాలు చేశారు. దాంతో, చిర్రెత్తుకొచ్చిన రొనాల్డో వాళ్లకు అసభ్యకరమైన గెశ్చర్ చూపించాడు. మెస్సీ మద్దతుదారులకు తన పురుషాంగం చూపిస్తూ 'మీరు ఏమీ పీకలేర'నే అర్థం వచ్చేలా పోజు పెట్టాడు.

# రాహుల్‌కు తగ్గని గాయం... ఇంగ్లాండ్‌కు పయనం



**హైదరాబాద్:** టీమిండియా మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ కెఎల్ రాహుల్ కండరాల నొప్పితో గత కొన్ని రోజుల నుంచి బాధపడుతున్నాడు. తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో తొడ కండరాల పట్టేయడంతో అతడు మూడు టెస్టు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. గత 20 రోజుల నుంచి బిసిసిఐ వైద్య బృందం అతడికి చికిత్స అందిస్తోంది. ధర్మశాల వేధికగా ఐదో టెస్టు మ్యాచ్‌లో ఆడుతాడని అందరూ భావించారు. ప్రాక్టీసు చేస్తుండగా మళ్లీ గాయం తిరగబెట్టడంతో బిసిసిఐ వైద్యం బృందానికి ఏం చేయాలో తోచడం లేదు. రాహుల్‌ను లండన్ పంపించేందుకు బిసిసిఐ సిద్ధమైనట్టు సమాచారం.వరల్డ్ కప్, దక్షిణాఫ్రికా సిరీస్‌లో వికెట్ కీపింగ్ చేయడంతో రాహుల్‌పై ఒత్తిడి పెరిగింది. దీంతోనే అతడు తొడ కండరాల పట్టేసినట్టు సమాచారం. రాహుల్ రిపోర్ట్‌ను ఇంగ్లాండ్ వైద్యులకు పంపించారు. ఇంగ్లాండ్‌లో చికిత్స తీసుకోవాలని లండన్ వైద్యులు సూచించారు. దీంతో రాహుల్ ఇంగ్లాండ్ కు పయనమవుతున్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత్ ఇప్పటికే 3-1 తేడాతో ముందంజలో ఉంది. ఇప్పటికే బౌలర్ షమీ గాయపడిన లండన్ చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.

# దర్శకుడు శంకర్ నిర్మాణంలో హిస్టారికల్ వెబ్ సిరీస్‌లు



ప్రముఖ దర్శకుడు ఎన్.శంకర్ నిర్మాతగా, దర్శకత్వ పర్యవేక్షణలో మూడు హిస్టారికల్ వెబ్ సిరీస్‌లు రూపొందనున్నాయి. ఎన్.శంకర్ టీవీ అండ్ ఫిల్ స్టూడియో బ్యానర్‌లో ఇవి తెరకెక్కనున్నాయి. ఈ సందర్భంగా ఎన్.శంకర్ మాట్లాడుతూ.. "తెలంగాణ సాయుధ పోరాటం నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు మొదటి వెబ్ సిరీస్‌కు శ్రీకారం చుడుతున్నాం. అక్టోబర్ నుంచి ఈ వెబ్ సిరీస్ షూటింగ్ మొదలవుతుంది. ఇక మహాత్మ జ్యోతిరావు పూలే అనుభవాలు, ఆయన జీవితంలో జరిగిన సంఘటనలు, సంఘర్షణల నేపథ్యంలో రెండవ వెబ్ సిరీస్‌ను రూపొందించనున్నాము.డా.బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి, అట్టడుగు ప్రజలు, అణగారిన వర్గాలకు ఇచ్చిన గొప్ప రాజ్యాంగ స్ఫూర్తిని, ఆయన వ్యక్తిగత జీవితంలో అనుభవించిన బాధలు, వ్యక్తి నుండి వ్యవస్థగా తను మారడానికి మధ్య జరిగిన సంఘర్షణల ఇతివృత్తంగా మూడో వెబ్ సిరీస్ వర్క్ జరుగుతోంది. ఇక మహాత్మ జ్యోతిరావు పూలేతో పాటు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌ల వెబ్ సిరీస్‌లు వారి బయోగ్రఫీలు కాదు. ఈ మూడు వెబ్ సిరీస్‌లను తెలుగు, హిందీ భాషల్లో నిర్మిస్తాం"అని అన్నారు.

# నేను చేసింది తప్పే.. ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్న : నాగబాబు



మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రం మార్చి 1న పాన్ ఇండియా లెవెల్లో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. అయితే రీసెంట్‌గా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగగా.. ఈ వేడుకలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.ఈ ఈవెంట్లో నాగబాబు మాట్లాడుతూ.. "వరుణ్ తేజ్ తన కెరీర్ బిగినింగ్ నుంచి ఛాలెంజింగ్, రిస్క్‌తో కూడుకున్న పాత్రలు చేస్తున్నాడని చెప్పారు. ఇది ఒక తండ్రిగా తనకు ఎంతో గర్వాన్ని కలిగిస్తోందని.. ముఖ్యంగా ఆర్మీ, పోలీస్ తరహా పాత్రలకు వరుణ్ హైట్, బాడీ లాంగ్వేజ్ సరిగ్గా సరిపోతాయని చెప్పారు. 5.3 అడుగులు ఉండే హీరో ఇలాంటి పాత్రలు వేస్తే అతడికి ఆ పాత్ర బాగుండదని అన్నారు. దీంతో ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. నాగబాబు మా హీరోనే అన్నాడంటూ పలు అభిమానుల సంఘాలు ఎక్స్ వేదిక ద్వారా నాగబాబును ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. ఇక ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో నాగబాబు తాజాగా క్షమాపణలు తెలిపారు."ఇటీవల జరిగిన వరుణ్ బాబు 'ఆపరేషన్ వాలెంటైన్' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నేను పోలీస్ క్యారెక్టర్ 6 అడుగుల మూడు అంగుళాలు ఉండే వ్యక్తులు చేస్తే బాగుంటుంది 5 అడుగుల మూడు అంగుళాలు వ్యక్తులు చేస్తే నొప్పదు అన్నట్టు మాట్లాడాను,ఆ మాటలు నేను వెనక్కి తీసుకుంటున్నాను, ఎవరైన ఆ మాటలకి నొచ్చుకునుంటే, అది యాదృచ్ఛికంగా వచ్చిందే కాని గా అన్న మాటలు కాదు, అందరు అర్థం చేసుకుని క్షమిస్తారని ఆశిస్తున్నాను".. అంటూ నాగబాబు రాసుకోచ్చాడు.

## పెళ్లి వార్తలపై స్పందించను.. సోషల్‌మీడియాలో పుకార్లపై తాప్సీ పన్ను ఆగ్రహం



తన పెళ్లి గురించి సోషల్‌మీడియాలో వస్తున్న పుకార్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక తాప్సీ. మార్చి నెలాఖరున రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వివాహం చేసుకోనుందని ప్రచారం జరుగుతున్నది. ఈ వార్తలపై తాప్సీ స్పందించింది. 'ఇలాంటి వార్తలను ఎందుకు ప్రచారం చేస్తారో అర్థం కాదు. నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వ్యవహారాలపై సోషల్‌మీడియా వేదికగా స్పందించడం నాకు ఇష్టం ఉండదు. అందుకే ఈ విషయంపై ఏం మాట్లాడదలచుకోలేదు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వార్తలపై స్పందించను' అంటూ సమాధానమిచ్చింది.దీంతో ఈ అమ్మడి పెళ్లి వార్తలకు చెక్ పడ్డట్లయింది. డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోతో తాప్సీ గత కొన్నేళ్లుగా ప్రేమాయణాన్ని సాగిస్తున్నది. వీరిద్దరు కలిసి పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరైన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. పదేళ్ల నుంచి అతనితో ప్రేమలో ఉన్నట్లు తాప్సీ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే పెళ్లి విషయంపై మాత్రం స్పందించడానికి అనేక సందర్భాల్లో నిరాకరించింది.

# రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో ట్విస్ట్.. నటి లిషి మిస్సింగ్!





గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో ట్విస్ట్ చోటుచేసుకుంది. డ్రగ్స్ కేసులో నిందితురాలిగా ఉన్న నటి లిషి కనిపించడంలేదని ఆమె సోదరి కుషిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ డ్రగ్స్ కేసులో పలువురు సినీ సెలబ్రిటీలు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ నెల 24న రాడిసన్ హోటల్ లో ప్రధాన నిందితుడు వివేకానంద్ డ్రగ్స్ పార్టీ నిర్వహించాడని.. ఈ పార్టీలో సెలబ్రిటీలు శ్వేత, నీల్, లిషి, డైరెక్టర్ క్రిష్ కూడా పాల్గొన్నారని పోలీసులు తెలిపారు. వీరంత ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.ఇక, డ్రగ్స్ కేసు రిపోర్టులో క్రిష్ ను నిందితుడిగా చేర్చుతూ.. ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ముందు విచారణకు వస్తానని తెలిపిన క్రిష్.. ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

# సింగర్ చిన్మయి శ్రీపాదపై పోలీసులకు ఫిర్యాదు



స్టార్ సింగర్ చిన్మయి శ్రీపాద.. భారతదేశంపై అగౌరవమైన, అనుచిత వ్యాఖ్యలు కించిస్తూ గచ్చిబౌలి పోలీసు స్టేషన్ లో కుమార్ సాగర్ అనే హెచ్ సియు విద్యార్థి ఫిర్యాదు చేశాడు. అమ్మాయిల డ్రెస్సింగ్, తిరుగుళ్లపై సీనియర్ నటి అన్నపూర్ణమ్మ మాట్లాడిన మాటలపై సింగర్ చిన్మయి శ్రీపాద కౌంటర్ ఇస్తూ.. మధ్యలో భారత దేశాన్ని స్టుపిడ్ కంట్రీ(చెత్త దేశం)గా, భారత దేశంలో పుట్టడం నా కర్మా అని చిన్మయి ఇన్‌స్టాగ్రామ్ వేదిక అన్నారు.అన్నపూర్ణమ్మకి ఏమైనా చెప్పలనుకుంటే అమె గురించి మాత్రమే చెప్పాలి.. కానీ భారతదేశాన్ని తక్కువ చేసి మాట్లాడడం సరైన పద్ధతి కాదు.. భారతదేశంలో ఉంటూ.. దేశ సౌకర్యాలు అనుభవిస్తూ, దేశపు గాలి పీలుస్తూ భారత దేశంలో పుట్టడమే కర్మ అనడం, భారతదేశం ఒక చెత్త దేశం అని అనటం బాధని, కోపాన్ని కలిగించే విషయమని సింగర్ చిన్మయి శ్రీపాదపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కుమార్ తెలిపాడు.

## తల్లి కాబోతున్న దీపికా పదుకొణె

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె త్వరలో తల్లి కాబోతోంది. ఈ శుభవార్తను సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో పంచుకున్నారు దీపికా. 2024, సెప్టెంబర్ నెలలో తమ బేబి రాబోతున్నట్లు తెలిపింది. దీంతో పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు దీపికా, రణ్ వీర్ సింగ్ దంపతులకు కాంగ్రాట్స్ తెలుపుతున్నారు. కాగా, దీపికా, రణ్ వీర్ లు.. 2018లో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఆరేళ్ల తర్వాత తొలిసారి ఈ స్టార్ కపుల్ తల్లిదండ్రులు కాబోతున్నారు.




## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
59 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written